

పి.యస్.ఆర్. పిక్చర్స్ వారి

లక్ష్మీకటాక్షం

దర్శకత్వం — బి.విఠలాచార్య
నిర్మాత — పింజల సుబ్బారావు

తారాగణం :-

నటరత్న, పద్మశ్రీ

N. T. రామారావు

సత్యనారాయణ

ప్రభాకరరెడ్డి

బాలయ్య

బాలకృష్ణ

మిక్కిలినేని

కాశీనాధ్

ఎ. యల్. నారాయణ

జగ్గారావు

కె. ఆర్. విజయ

రాజశ్రీ

జ్యోతిలక్ష్మి

హేమలత

ధనశ్రీ

శ్రీవాణి

యమున

నిర్మాత : **పింజల సుబ్బారావు**

దర్శకత్వం; **బి. విఠలాచార్య**

రిలీజ్ :

ఆంధ్రా, సీడెడ్ ; జయలక్ష్మి పిక్చర్స్

నైజాం : దివ్యదత్తా ఫిలిమ్స్

సాంకేతిక నిపుణులు

కథ : హెచ్. వి. సుబ్బారావు

రచన : చిల్లర భావన్నారాయణరావు, **B. A., B. O. L.**

నేపథ్యగాయకులు : ఘంటసాల, మాధవపెద్ది సత్యం, సుశీల, జానకి, పి. లీల, యల్.ఆర్. ఈశ్వరి, సావిత్రి, విజయలక్ష్మి

సంగీతం : యస్. పి. కోదండపాణి

కెమెరా : హెచ్. యస్. వేణు

నృత్యం : కె. యస్. రెడ్డి

కళ : కుదరవల్లి నాగేశ్వరరావు

స్టంటు : శివయ్య

దుస్తులు : యం. రామారావు

మేకప్ : సాంబయ్య, పీతాంబరం, కృష్ణ, వెంకటేశ్వరరావు, నారాయణ, శివరాం

కో-డైరెక్షన్ : వైకుంఠరామశర్మ

సహకార దర్శకులు : రఘు, రాజు

స్టిల్సు : రామస్వామి

పబ్లిసిటీ : రామదాసు, మూర్తి, వెంకటేశ్వరరావు

ప్రెస్ పబ్లిసిటి : జయలక్ష్మి

ప్రొడక్షన్ : ఐ. కృష్ణమూర్తి, కృష్ణయ్యర్

పాటలు : చిల్లర భావన్నారాయణరావు, సి. నారాయణరెడ్డి, కొసరాజు, విశ్వప్రసాద్

స్టూడియో : వాహిని

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-3 ఫోన్ : 7064

పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారి

"లక్ష్మీ కటాక్షం"

--: చిత్రకథ :--

అదృష్టం ఒకరిదైతే ఆశ మరొకడిది. చేతిలో గీత లేకపోతే వాతలు పెట్టుకుంటే మాత్రం వచ్చి పడుతుందా సిరి ?

పురంధర నగర రాజ్యంలో యెక్కడో ధనం వుందిట, ప్రక్కనే వున్న శృంగారపుర రాజ్యంలో ఆ ధనం దొరికే వివరాలు యెక్కడో వున్నాయట. ఇరువురికీ తెలియని యీ సంపద కోసం యెనిమిది తరాలనుండి శతృత్వం.

అతి ప్రయాస మీద ఆఖరికి ఆ వివరాలు శృంగారపుర మహారాజు మధురవర్మకు లభించాయి. ఆ రాజుకు పుట్టబోయే కుమారుడికే ఆ సంపద దక్కుతుందని తేలింది. గర్భవతి అయి వున్న మహారాణి తన కలలు పండాయి అని సంబర పడింది.

పుట్టెడు సంపదను పుట్టబోయే వాడిదాకా వుండనిస్తారా పుట్టినవాళ్లు. అందుకే ప్రచండుడు తనకు లభించిన వివరాలతో లక్ష్యం సాధించ దలచాడు. ఫలితం పరాభవం పొందటం మాత్రమే అయింది.

కాని పుట్టినబిడ్డ మాత్రం దక్కాడా! పుట్టీపుట్టగానే పులి వాత బడ్డాడు. రాజదంపతుల ఆశలు అడుగంటాయి. జీవచ్ఛవాల్లాగా బ్రతకసాగారు.

రాజదంపతుల దుఃఖాన్ని చూచిన ప్రచండుడు ఎంతో బాధపడ్డాడు. తన గురుదేవుడు వాళ్లకిచ్చిన మాట నిలబెట్టా

లని, ఆ సంపదను వారి స్వాధీనం చేయాలని నడుంగట్టాడు. అదృష్ట జాతకుడైన ఆ రాచబిడ్డ ఆయుర్దాయంతో యెక్కడో వుండే వుంటాడన్న వారి ఆత్మ విశ్వాసాన్ని అభినందించాడు. రాచ బిడ్డనూ, ఆ సంపదనూ తీసుకురావటానికి తన ప్రియ తమ శిష్యుడు పులవర్ధనుడితో సహా పూనుకున్నాడు.

రాజ దంపతుల పుత్ర వాత్సల్యాన్ని గమనించిన పుల వర్ధనుడి మనస్సు ద్రవించిపోయింది. ఆ రాచబిడ్డ యెక్క డున్నా ఆ సంపదతో పాటు తీసుకొచ్చి యిస్తానని మహా రాణికి మాట యిచ్చాడు.

పులవర్ధనుడి మాటతో రాజదంపతుల ఆశలు చిగురిం చాయి. పురంధరనగర మహారాణి, అవివాహిత, అందగత్తె. తన రాజ్యంలోవున్న ధనాన్ని తరలించుకుపోతుంటే చూస్తూ వూరుకుంటుందా ? ఆ మహారాణి మహా యుక్తిపరురాలు. మారువేషంలో వచ్చి మదన మన్మధుడైన పులవర్ధనుణ్ని తన వలపు వయ్యారాలతో మురిపించింది. కోరికల గొలుసులు వేసి ప్రేమ బంధిఖానాలో బంధించింది !

* ఆమె ప్రేమ ఫలించిందా ?

* పులవర్ధనుడు రాజదంపతుల కిచ్చినమాట నిలబెట్టుకున్నాడా ?

* పులినోటబడ్డ శిశువు ఎలా బ్రతుకుతాడు ?

* ఇంతకీ... 'లక్ష్మీకటాక్షం' ఎవరికి లభించింది ?

ఈ వివరాలన్నీ వెండితెరమీద "లక్ష్మీ కటాక్షం"లో

లభిస్తాయి మీకు.

పాటలు

1. రచన : చిల్లర భావన్నారాయణ పాడినవారు : మాధవపెద్ది, సావిత్రి

గురువు : శుక్లాంబర ధరం విష్ణుమ్ శశివర్ణమ్ చతుర్భుజమ్
విద్యార్థి : శుక్లాంబర ధరం విష్ణుమ్ శశివర్ణమ్ చతుర్భుజమ్
గురువు : ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోప శాంతయే
విద్యార్థి : ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోప శాంతయే

2. రచన : చిల్లర భావన్నారాయణ పాడినవారు : ఘంటసాల

సకల విద్యామయీ ఘన శారదేందు
రమ్య పాండుర రూపిణీ: రాజతార్థ
విద్యలెల్లను నేర్చితి, విమల మార్గ
దీక్ష నడిపింపుమా, భారతీ నమస్తే

3. రచన : చిల్లర భావన్నావారాయణ పాడినవారు : ఘంటసాల

నాడు గురుదేవు కార్యార్థి నౌచు నేడు
వచ్చితిని, ఎట్టి విఘ్నముల్ బడయకుండ
కరుణ దీవింప వేడితి కరము మోడ్చి
విజయమును గూర్చుమా! నమో విఘ్నరాజా!!

4. రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఎస్. జానకి

పొన్నచెట్టు మాటున పొద్దు వాలి పోయింది
గున్న మావి గుబురున కోయిలమ్మ కూసింది
ప॥ హేయిరే పైరుగాలి ఆగి ఆగి యిసిరింది
అరెరె పైటచెంగు ఆగలేక ఎగిరింది
వయసే వాగులాగ దూకింది
గుండెలో కొండమల్లె గుబాళించి నవ్వింది

చ॥ గడుసరి సూరీడు పడమటు చేరాడు
ఇంపైన సందెపడుచు చెంపలు రెండు గిల్లాడు
అది తలచుకుంటె వల్లమాలిన పులకరింత
అది తెలుసుకుంటే చిలిపి సిగ్గుల చిలకరింత

చ॥2 నచ్చిన చినవాడు మెచ్చిన జతగాడు
నాపైన మనసుపడి రేపో మాపో రాకపోడు
వాడు వెంటబడితే జంట గూడితే యెన్నెలపంట
వాడి కంటి పాపలో కొంటె సూపునై కాపురముంటా
॥హాయి రే॥

5. రచన : కొనరాజు పాడినవారు : ఘంటసాల, ఎస్. జానకి

అతడు : కిలకిల బుల్లెమ్మా! ఒహొ! ఒహొ
కిలాడి బుల్లెమ్మా
నీ ఒంటిమీద చెయ్ ఎయ్యంగానే వులిక్కి పడతావే ॥కిల॥

ఆమె : బడాయి మావయ్యో: ఉహు: ఉహు: ఉహు:
అడావు డేందయ్యో!
నువు పట్టుపగులే నను పటుకొందవూ
పరువు పోతదయ్యో ॥బడాయి॥

అతడు : నీ బిత్తర సూపులు సూసీ
నీ నడకల వూపులు సూసీ
నా మనసూ జిల్ జిల్ మంటాదే
సేతులోన సిక్కినావు, బూకరించి పోలేవు
సిగ్గు వొదిలి రావే నాదానా ॥కిల కిల బుల్లెమ్మా॥

ఆమె : కన్నెపడుచు కంటబడితే
నమ్మి కాస్త దగ్గరకొస్తే
మొగ వోళ్లూ సైగలు చేస్తారూ
ఒళ్ళుపైన తెలుసు కోరు
యెనక ముందు సూసుకోరు
యెర్రెక్కి పైన బడతారూ!

అతడు : మీా సంగతి తెలుసునులేవే
ముందట్టా చెబుదురులేవే
నేనెరగని వాళ్లా పోవే
ఎగిరి ఎగిరి పడతారు
బిగువు కాస్త సూపుతారు
సల్లంగ దారి కాస్తారూ!

ఆమె : ఎవరూ?

అతడు : మీారూ!

ఆమె : అవ్వ!

అతడు : అవ్వలేదు బువ్వలేదు రా

ఆమె : నవ్వులాట కాదులే పో పో

అతడు : రా; ఆమె: పో; అతడు: రా; ఆమె: పో.

6. రచన: చిల్లర భావన్నారాయణ పాడినవారు: ఘంటసాల

గత సువిజ్ఞాన ప్రకాశమ్ము మరల
కల్గించితివి తల్లీ కారుణ్యవల్లీ
జయ తిమిరి నిర్ఘాత దరహాస వల్లరీ
జయప్రణవ నాదాత్త ఝుంకార బంభరీ
సకల సంపత్కరీ జ్ఞానేశ్వరీ నమో...

7. రచన: చిల్లర భావన్నారాయణ పాడినవారు: పి. సుశీల

జో: జో:
లాలి లాలి లాలీ
చిన్నారి పాపాయి లాలీ
ఎన్నెన్ని జన్మాల
పుణ్యాల ఫలమో
ఈ తల్లి ఒడిలోన
వెలిశావు తండ్రీ
లాలీ లాలీ లాలీ

నా కంటి పాపా
నిదురింప వోయీ
నా పాల యెదలోని
దీపాని వోయీ
హాయీ హాయీ హాయీ!

8. రచన: డా॥ సి. నారాయణరెడ్డి   పాడినవారు: ఘంటసాల, పి. సుశీల

అతడు : అమ్మమ్మమ్మమ్మమ్మొమ్మొ తెలిసిందిలే
గుట్టు తెలిసిందిలే
నీ రూపులోన నీ చూపులోన
ఏ రాచ కళలో మెరిసేననీ

ఆమె : అమ్మమ్మమ్మమ్మమ్మొమ్మొ తెలిసిందిలే
గుట్టు తెలిసిందిలే
ఏ కొంటె ఎరుడో
గంధర్వ వీరుడో
నా కళ్లలోన నవ్వేననీ

చరణం :

అతడు : కులికే వయసే పులకించిపోగా
కొంగు ఆగుతుందా ఎదలో కదలే
పొంగు ఆగుతుందా

ఆమె : పువ్వల్లే మారిపోయి – ముద్దుల్లో తేలిపోయి
కవ్విస్తే కన్నె మనసు ఆగుతుందా ॥అమ్మ॥

చరణం : 2

ఆమె : వలచే జాబిలి యిలపైన రాగా
కలువ దాగుతుందా విరిసే మురిసే తలపు దాగుతుందా

అతడు : తీగల్లే అల్లుకుంటే ఆమె: ఓ ఓ
గుండెల్లో ఝల్లుమంటే ఆమె: ఓ ఓ
దాచినా దోరవలపు దాగుతుందా ॥అమ్మమ్మ॥

9. రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఘంటసాల, పి. సుశీల

ఆమె : రా వెన్నెల దొరా కన్నియను చేర
ప॥ రా కన్ను చెదర వేచితిని రారా
అతడు : ఈ పాల వెన్నెలలోన
చ॥ నీ నీలి కన్నులలోన
ఉన్నాను లేవే ప్రియతమా
ఆమె : నీ మగసిరి నగవులు చాలునులే
నీ సొగసరి నటనలు చాలునులే
నీ మనసైన తారను నే కానులే
అతడు : రా వెన్నెల దొరా వింత కనవేరా
పల్లవి : రా చిలక దొరా అలిగినది లేరా!
ఆమె : ఈ మబ్బు తెర చాటేలా
ఈ నింగి పయినాలేలా
ఎద నిండిపోరా చంద్రమా
అతడు : నీ పగడపు పెదవుల జిగి నేనే
నీ చెదరని కవుగిలి బిగి నేనే
నా యెదనిండ నీవే నిలిచేవులే ॥రా వెన్నల దొరా॥

10. రచన: చిల్లర భావన్నారాయణ పాడినవారు : పి. సుశీల విజయలక్ష్మి

కథానాయకి: నా వయసు సుమగంధం
నా మనసు మకరందం
కొని పోవోయి వలపుల నా రాజా ॥నా వయసు॥
అందగాడా జలకాలాడే
సుందరి నీకై వేచిందీ
మధుప్రియ : సిగ్గు సింగారాల బిగువూ చూచె లేవే
సిగ్గు నిండారంగ నిన్నే కోరి చేరె

కథానాయకి: అయ్యో, యింతేన మరియేమొ
అనుకున్నానూ... ...
వేడి రగిలే విరహం సాగె
చెంతకు రాడేమె చెలికాడు

మధుప్రియ : ప్రేమ బాణం నీపై గురిపెట్టాడే భామ
అయ్యొ యేమౌతావో, చక్కని చెక్కెర బొమ్మ

కథానాయకి: ఏమె యీ బాధ పడలేనె యీ వేళా ॥నా వయసూ॥

11. రచన : చిల్లర భావన్నారాయణ పాడినవారు : పి. లీల
ఎస్. జానకి & కోరస్

కోరస్ : స్వాగతం స్వాగతం
శాత్రవ జన జైత్ర స్వాగతం ॥స్వాగ॥

1వ ఆమె: సుకృతావతార దయసేయుమురా
2వ ఆమె: రతనాల బాట పయనింపుమురా
1వ ఆమె: రతి రాజ సార
2వ ఆమె: రణరంగ ధీర

కోరస్ : వర శుభ గుణ సువదన భూరి భూరమణ
పూజ తాబ్జ చరణా ॥స్వాగ॥

1వ ఆమె: పూబాల వికసించె నీ నవ్వులో
2వ ఆమె: భూమాత పులకించె నీ దారిలో
1వ ఆమె: పున్నెము పురివిచ్చె
2వ ఆమె: వన్నెల సిరి హెచ్చె

ఇద్దరు : అందాలె నిను మెచ్చె
ఈవు యేజనని నోముపంట వవురా ॥స్వాగ॥

1వ ఆమె: శ్రీదేవి నెలకొన యీ మందిరం
2వ ఆమె: రారాజ వరులైన రాదుర్లభం
1వ ఆమె: రమ్మిటు జయశీల
2వ ఆమె: రంజిత జనపాల

ఇద్దరు : నీ మ్రోల రసలీల
ముద్దులే పలికె
దివ్వెలే కులికెరా ॥స్వాగతం॥

12. రచన : చిల్లర భావన్నారాయణ పాడినవారు : **ఘంటసాల**

ధన్యోస్మి ధన్యోస్మి త్రైలోక్యమాతా
శ్రీమన్మహా సర్వలోక ప్రవృత్తి ప్రకాశావకాశ ప్రభాకారిణీ!
పావనీ! నిత్యసౌభాగ్య సంపన్న సంవర్ధినీ, శ్రీమహాలక్ష్మి
మాణిక్య సౌవర్ణ హేరాళ హారావళీ రంజితా మేయ
చాంపేయ గాత్రీ పయోరాశిపుత్రీ! నమోవిష్ణు పత్నీ
నమస్తే, నమస్తే, నమస్తే, నమః

13. రచన : చిల్లర భావన్నారాయణ **పాడినవారు** : ఎస్. జానకి

శుక్రవారపు పొద్దు సిరిని విడువద్దు
దివ్వె నూదగవద్దు బువ్వ పెట్టద్దు
తోబుట్టువుల మనసు కష్ట పెట్టద్దు
తొలి సంజ మలిసంజ నిదుర పోవద్దు
మాతల్లి వరలక్ష్మి నిను వేడదపుడు
ఇల్లాలు కంట తడి పెట్టనీ యింట
కల్లలాడని యింట గోమాత వెంట
ముంగిళ్ల ముగ్గుల్లో పసుపు గడపల్లో
పూలల్లో పాలల్లో ధాన్య రాసుల్లో
మా తల్లి మహాలక్ష్మి స్థిరముగా నుండు

14. రచన : విశ్వప్రసాద్ పాడినవారు : **L. R. ఈశ్వరి**

అందాల బొమ్మను నేను చెలికాడ
మందార వల్లిని నేను విలుకాడ
ముద్దు ముద్దుగా హాయి హాయిగా చేరరారా..
చేరిపోరా మోహన రాజా మన్మధ రాజా
రాజా ॥అందా॥

నీలో కదిలే కోరికలేవో
నీలో మెదిలే లాలసలేవో
మారాము చేసెను లేరా
గారాలు ముగించి రారా
తనువంతా తీయని తాపమురా
తనువంతా తీయని తాపమురా
నాలో మెరిసే అందము నీదే
నాలో కురిసే చందము నీదే
జాగేలా వేగిర లేరా—కౌగిట్లో బిగించ రారా
నిను కోరి చేరిన భామనురా ॥అందాల॥

15. రచన : చిల్లర భావన్నారాయణ పాడినవారు : కోరస్

జయ జయ మహాలక్ష్మి
జయ మహాలక్ష్మి
ఈ దివ్య కథ చూడ యేతెంచినట్టి
అందరికి అలరారు అఖిల భోగాలు
సకల సౌఖ్యమ్ములు సర్వ సంపదలు
పిల్లలు పాపలు కొల్లంగ సిరులు
కలుగంగ దీవించి
తరుణించవమ్మా
కరుణించవమ్మా
ఓ మహాలక్ష్మి
శ్రీ మహాలక్ష్మి
జయ మహాలక్ష్మి




JAYALAKSHMI
PUBLICITIES